పలు అభివృద్ధి
. ఇప్పటికైనా
కీగా ఉన్న
స్టులను భర్తీ

## తెలంగాణ కోసం

# ఇక అక్షర సంగ్రామమే..

- తెరవే రాష్ట్ర మహాసభల్లో గళమెత్తిన కలంయోధులు..
- అంబరాన్నంటిన తెలంగాణ సాహితీ సంబరం
- హోరెత్తిన జై తెలంగాణ నినాదం..



మహాసభల్లో మాట్లాడుతున్న తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గౌరీ శంకర్

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఇక అక్షర సంగ్రామం తప్పదని తెలంగాణ కవులు, రచయితలు ముక్త కంఠంతో నినదించారు. ఆదివారం నిర్మల్‌లో జరిగిన తెలంగాణ రచయితల వేదిక ఆరో మహాసభలకు వేలాది మంది సాహిత్యాభిమానులు తరలివచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణకు సంబంధించిన పలు అంశాలపై రచయితలంతా తీర్మానాలు చేశారు. వక్తల ప్రసంగాలు, కళాకారులు ప్రదర్శనలు సభికులను ఉత్తేజ పరిచాయి.

- ఆన్‌లైన్, నిర్మల్

§ 6లో